వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
ఆదివారం
28.12.2025
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

మానసాని కృష్ణా రెడ్డి

చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190

# ఉపాధిపై ఉద్యమిద్దాం

**ఇండియా కూటమి పార్టీలతో కలిసి ముందుకెళ్దాం**

**జీ రామ్‌జీ చట్టంతో రైతులు, కూలీలకు తీవ్ర నష్టం**

**సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**5 నుంచి కాంగ్రెస్ 'నరేగా బచావో' ఉద్యమం**

**న్యూఢిల్లీ, డిసెంబరు 27 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ నరేగా)లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై రైతులను సంఘటితం చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపా దించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టంతో జరిగే నష్టం గురించి పల్లెపల్లెకూ తిరిగి అన్నదాతలకు అవగాహన కల్పిద్దామని సూచిం చారు. నరేగాకు మద్ద తుగా గ్రామస్థాయిలో పెద్దఎత్తున ఉద్యమ కార్యాచ రణ చేపడదామని చెప్పా రు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మా ట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేలా వ్యవహరి స్తోందని మండిపడ్డారు. "నరేగా స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టంతో దేశంలోని రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కూలీలకు తీవ్ర నష్టం కలి గిస్తుంది. కోట్లాదిమంది గ్రామీణ వ్యవ సాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంతో గ్రామీణ పేదలు పని కోల్పోయే ప్రమాదముంది. నరే గాకు మద్దతుగా.. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా రైతుల ను సంఘటితం చేయాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశంలోని 9 రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని విపక్ష పార్టీలు అధికారంలో ఉన్నాయని, వారందరినీ కలుపుకొని వెళుతూ నరేగాకు మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని సూచించారు. కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం కొత్త కార్యక్రమాలు చేస్తోందని, పాత చట్టాలకు పాతరేస్తూ, కొత్త చట్టాలను రూపొందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్న దళితులు, గిరిజనులు, మైనార్టీలను టార్గెట్ చేస్తోందని, ఆయా వర్గాలు ఎన్నికల్లో పాల్గొనకుండా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంతసేపు ముచ్చ టించారు. సీడబ్ల్యూసీ సమావేశం కోసం శుక్రవారం రాత్రికే ముఖ్యమంత్రి ఢిల్లీకి చేరుకు న్నారు. తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసం నుంచి నేరుగా బయలు దేరి శనివారం ఉదయం 10.30 గంటలకు ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడి ప్రవేశ ద్వారం వద్ద సోనియా గాంధీ కోసం రాహుల్ నిరీక్షిస్తున్నారు. రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లగానే రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలక రించారు. దాదాపు 10 నిమిషాలకు పైగా వారిరువురూ ముచ్చటించారు. అంతలోనే అక్కడికి సోనియా రావడంతో ఇద్దరూ ఎదురెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఆ తర్వాత మరో 5 నిమిషాలపాటు సోనియా, రాహుల్‌తో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, ఖాళీగా ఉన్న రెండు మంత్రివర్గ స్థానాలపై రాహుల్‌తో రేవంత్ రెడ్డి మాట్లాడినట్లు సమాచారం.



## జీవో 252

# వెనక్కి తీసుకోవాల్సిందే

**రాష్ట్ర ప్రభుత్వమే జర్నలిస్టులను విభజించాలనుకోవడం సరికాదు**

**14వేల మంది జర్నలిస్టులకు అన్యాయం చేయాలనుకోవడం దారుణం**

**జర్నలిస్టుల ఉద్యమాన్ని మీడియా అకాడమీ చైర్మనే రాజకీయాలనడం శోచనీయం**

**టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ విమర్శ**



**హైదరాబాద్ , డిసెంబర్ 27 :** రాష్ట్రంలో జర్నలిస్టులను విభజించేలా తీసుకొచ్చిన జీవో 252ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని టీయూడబ్ల్యూజే(143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఆందోళనకు దిగిన యూనియన్ ప్రతిని ధులు, జర్నలిస్టులను పోలీసులు అదుపులోకి తీసు కొని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారిని కలిసి సంఘీభావం తెలిపి, ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఇచ్చినట్టు గానే జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నా, ఇంతవరకు జర్నలిస్టులకు అక్రెడిటేష న్లు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. గతంలో అన్ని యూనియన్లను కలుపుకొని 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. జర్నలిస్టులు 13 ఏండ్ల పాటు తెలంగాణ ఉద్య మంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని, ఇది గుర్తిం చే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ అక్రెడి టేషన్లు ఇచ్చేందుకు నిర్ణయించారని పేర్కొన్నా రు. ప్రస్తుత ప్రభుత్వం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులం టూ విభజించడం సరికాదని అభిప్రాయప డ్డారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ల విషయంలో మీడి యా అకాడమీ ప్రస్తుత చైర్మన్ గతంలో వ్యతిరే కం గా మాట్లాడారని గుర్తు చేశారు. జర్నలిస్టులుగా హక్కుల కోసం పోరాడుతుంటే మీడియా అకాడమీ చైర్మన్ రాజకీయాలు ఆపాదించడం శోచనీయమ న్నారు. తన హయాంలో మీడియా అకాడమీ చైర్మ న్‌గా రూ. 42కోట్ల నిధులు తీసుకొచ్చానని, కొత్త భవనం నిర్మించానని, కొవిడ్ సమయంలో రూ. 7కోట్లు జర్నలిస్టులకు కేసీఆర్ ద్వారా ఇప్పించానని గుర్తుచేశారు. జర్నలిస్టులు సాధించుకున్న హక్కుల ను సీఎం రేవంత్‌రెడ్డి లాక్కునే ప్రయత్నం చేయొ ద్దని కోరారు. జీవో 252 ద్వారా 14వేల మంది జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని సీఎం, సమాచార శాఖ మంత్రి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులందరికీ ఒకే రకమైన కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌ది మోసపు పాలన

**రేవంత్ పాలనపై జనాల్లో తిరుగుబాటు మొదలైంది**

**ప్రజల్లో ఆలోచన, రాష్ట్రంలో మార్పు వస్తున్నది**

**బీఆర్ఎస్ 45% సర్పంచ్‌లు గెలువడమే ఉదాహరణ**

**రెండేండ్లలో ఒక్క హామీనీ అమలు చేయని సర్కార్**

**కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్థ, అవినీతి పాలన**

**కేసీఆర్ హయాంలోనే ధనిక రాష్ట్రంగా తెలంగాణ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు**

**మానుకోటలో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం**




**కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు ఆడబిడ్డలకు రూ.2,500, రైతుబంధు రూ.15 వేలు ఇవ్వాలని అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటున్నడు రేవంత్‌రెడ్డి. అవ్వాతాతలకు రూ.4 వేలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు అంటివి! ఆడబిడ్డలకు స్కూటీలంటివి! 2 లక్షల ఉద్యోగాలంటివి! నెలకు 4 వేల నిరుద్యోగ భృతి అంటివి! తులం బంగారం అంటివి! ఇప్పుడు ఆడబిడ్డల మెడలో పుస్తెలతాడు ఎత్తుకుపోయే పరిస్థితి తెస్తివి!**

**హనుమకొండ, డిసెంబర్ 27 :** తెలంగాణలో మార్పు మొదలైందని, కాంగ్రెస్‌పై తెలంగాణ అంతటా తిరు గుబాటు ప్రారంభమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రెండేండ్లలోనే తిరగబడే పరిస్థితి వచ్చిందని తెలిపా రు. రెండేండ్లలో రెండుసార్లు రైతుబం ధు ఎగ్గొట్టిన దొంగ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కాలు బయట పెట్టగానే కొందరు మొరుగుతు న్నా రని, ఒక మీడియా సమావేశానికే వణికిపోతు న్నారని ఎద్దేవాచేశారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిని పట్టు కొని అడ్డగోలుగా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డిని, అన్ని భాషల్లో తిట్టగలిగే శక్తి తనకు ఉన్నదని చెప్పారు. ముఖ్య మంత్రి అనే పదవికి గౌరవం ఇచ్చి ఓపిక పడుతున్నామని చెప్పారు. మహబూబాబాద్‌లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల తో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. '72 ఏండ్ల పెద్దమనిషి, తెలంగాణ తెచ్చిన నాయకుడు, ప్రజలు రెండుసా ర్లు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న వ్యక్తి.. ఇలాంటి వ్యక్తి విషయంలో ఏం మా టలవి? దుర్మార్గం కాకపోతే.. ఓసారి కాలు విరిగిందని ఆనందం. ఇంకో సారి ఆయన చచ్చిపోవాలని శాప నార్థాలు.. ఇది మంచి పద్ధతేనా? మాకు మాటలు రావా? బూతులు రావా? రేవంత్‌రెడ్డీ.. నీకు ఒకటే భాష వచ్చు. నువ్వు ఒకటే భాషలో తిడుతవు. నేను గట్టిగా అనుకుంటే మూడు భాషల్లో తిడుతా. హిందీ, ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూలో కూడా తిడుతా. ఇక్కడి లంబాడీ భాష కూడా నేర్చుకొని తిడుతా. నీ కన్నా ఎక్కువ భాషలు, తిట్లు వచ్చు. కానీ మా అమ్మానాయిన మంచి సంస్కారంతో పెంచిండ్రు. నిన్ను ఎట్ల పెంచిండ్రో నాకు తెల్వది. ఏం మాటలవి? ఏం భాష అది? నేను గుంటూరులో చదు వుకున్నా అంటడు. అవును.. నేను గుంటూరులో చదువుకున్న. ఇది తప్ప యితే భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకున్నావని మేం ఏమన్నా అన్న మా? అది మీ వ్యక్తిగతం. మీ కుటుం బ సభ్యు లను ఎన్నడూ ఏమీ అనం. అది మా సంస్కారం' అని విరుచుకుప డ్డారు. 'దేశంలోనే తలసరి ఆదాయం లో తెలంగాణను నంబర్‌వన్ రాష్ట్రం గా కేసీఆర్ తీర్చిదిద్దిండ్రు. బంగారు పల్లెంలో పెట్టి తెలంగాణను అప్పజెప్తే ప్రభుత్వం నడుప చేతగాక గుడ్లు పీకి గోటీలాడుతానంటవు.. పేగులు మెడ లో వేసుకుంటానం టవు. ఇదేనా నీ సంస్కారం?' అంటూ తీవ్రంగా మండి పడ్డారు. అబద్ధపు హామీలతో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేం డ్లుగా మోసపు పాలన చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు.

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను


వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక

# బిఆర్ఎస్ వైపు రామగుండం ప్రజలు

### బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరికలు




వాస్తవం : గోదావరిఖని

రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నారని, రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేం దుకు సన్నద్ధులై ఉన్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని,భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉదృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇక నుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు పూనుకున్న, అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన, నోటీసు ఇవ్వకుండా ఇబ్బందికి గురిచేస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు మీ వెంట ఉంటానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్మించుకున్న ఇండ్లు, దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్వ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దీన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు,బొద్దుపల్లి రాజు,మోబిన్,కొండసురేష్,పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

---

## మృతుని కుటుంబానికి ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సింగారం (గూడూరి) మల్లయ్య వయసు (80) అనారోగ్యంతో మృతి. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు. కొడుకు రాజు సెంట్రింగ్ కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం గడుపుతున్నారు. విషయం తెలుసుకున్న ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజు కుటుంబాన్ని పరామర్శించి సుమారు రూ 5000 వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు కప్ప చంద్రం, ఉపాధ్యక్షుడు మన్నె నర్సింలు, క్యాషియర్ గడ్డం స్వామి, సూరారం రాజు, పెద్దమాతర కనకయ్య, గూడూరు స్వామి, ఎర్ర భాస్కర్, గూడూరి రాజు, గూడూరి పోశయ్య, గూడూరి బాబు, గూడూరు మహేష్, గూడూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110


---

## గొర్రెల ఆరోగ్యమే పెంపకందారుల సంపద

### తుంగతుర్తిలో జీవాలకు ఉచిత నట్టల నివారణ




వాస్తవం : తుంగతుర్తి

గొర్రెలు, మేకల పెంపకందారులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే, జీవాల ఆరోగ్యంపై ముందుచూపుతో వ్యవహరించాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా పిలుపునిచ్చారు. స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన పెంపకందారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. నట్టల వల్ల జీవాలు రక్తహీనతకు గురై బలహీనపడతాయని, ఫలితంగా పెరుగుదల తగ్గి పెంపకందారులు నష్టపోతారని వివరించారు. సకాలంలో మందులు తాగించడం ద్వారా జీవాలను వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ముందస్తుగా చేపట్టే ఇటువంటి ఆరోగ్య రక్షణ చర్యలే భవిష్యత్తులో మందల అభివృద్ధికి, లాభాలకు బాటలు వేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రత్యేక శిబిరంలో మొత్తం 3,500 గొర్రెలు, 750 మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి. రవి ప్రసాద్ మరియు పశుమిత్ర గణేష్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మండల పరిధిలోని పెంపకందారులు పెద్ద సంఖ్యలో తమ జీవాలతో తరలివచ్చారు. పశువైద్య సిబ్బంది పెంపకందారులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.

---

## కళ్ళకల్ గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచితం నట్టల నివారణ మందుల పంపిణీ

### సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్



వాస్తవం : మనోహరాబాద్

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో శనివారం పశు వైద్య అధికారులు గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో భాగంగా పశు వైద్య అధికారులతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు అంతా కలిసి మూగజీవాలకు నట్టల నివారణ మందులు తాగించారు.ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలకు,మేకలకు తప్పనిసరిగా నటల నివారణ మందును తాగించాలని పేర్కొన్నారు.నట్టల మందు తాగడం వల్ల జీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా,ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మల్లేష్ యాదవ్,ఇర్ఫాన్,ఆరిఫ్ ఖాన్, సాయం బాబు,సత్యనారాయణ,వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్,బంటు శ్రీశైలం,కనిగిరి కృష్ణ,నాయకులు నరేందర్ రెడ్డి,సర్వన్ గౌడ్,గొర్రె కాపర్లు, పశు వైద్యాధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను వెంటనే సవరించాలి

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి**

**జర్నలిస్టుల సంక్షేమపై ప్రభుత్వ కాలయాపనను సహించం**

**టి యు డబ్ల్యు జె హెచ్ 143 జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా**

**రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన**



వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యు జె హెచ్ 143 జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ఛలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ .... ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూ జె హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కు పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**గ్రామ సర్పంచ్ రజిత**

వాస్తవం : జగదేవపూర్

అంగన్వాడి కేంద్రాలోనే పౌష్టికహారం అందుతుందని గ్రామ సర్పంచ్ కుదుదుల రజిత అన్నారు. శనివారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం అందుతుందన్నారు. పౌష్టికాహారం తోనే తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఆరేళ్ల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడి ద్వారా వచ్చే పౌష్టికారం గర్భిణీ స్త్రీలు తప్పకుండా తీసుకోవాలని పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. అనంతరం నూతన సర్పంచి రజితను అంగన్వాడి టీచర్ సాల్వతో సత్కరించారు. కార్యక్రమంలో టీచర్ రుక్మిణి, ఆయా బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండల కేంద్రంలో టోల్ ప్లాజా వద్ద గ్రామస్తులు ధర్నా



వాస్తవం : మాడుగులపల్లి

సర్వీస్ రోడ్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయని పలుమార్లు టోల్గేట్ సిబ్బందికి ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో ఈరోజు జరిగిన యాక్సిడెంట్ దృష్టిలో ఉంచుకొని మాడుగులపల్లి గ్రామస్తులంతా కలిసికట్టుగా వెళ్లి టోల్గేట్ దగ్గర ధర్నా చేయడం జరుగుతుంది.

## వీధి కుక్కల నుండి రక్షణ కల్పించండి : మాచనపల్లి గ్రామస్తులు



వాస్తవం : మాడుగులపల్లి

రోజు రోజుకు జనాలపై కుక్కలు దాడులు చేస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు అని తేడా లేకుండా అందరిపై తమ పంజా విసురుతున్నాయి. పిల్లలను పాఠశాలలకు, నిత్యవసర వస్తువులకు బయటికి పంపించాలన్నా కుక్కల భయంతో ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు వాపోతున్నారు. మాడుగులపల్లి మండల పరిధిలో మాచనపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుక్కల బెడదతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కల భారి నుండి కాపాడండి మహాప్రభో అని ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

## పాఠశాల అభివృద్ధికి మహాసేన (మాదిగ) యూత్ విరాళం



వాస్తవం : వేములవాడ

శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనగర్తిలో పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా మహాసేన (మాదిగ) యూత్ ఆధ్వర్యంలో హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ కు రూ.5,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, "తాము చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాలనే భావనతో యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి" అని తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మహాసేన యూత్ సభ్యులను హెడ్ మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

# నూతన సర్పంచికి సన్మానం



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండలం తిగుల్ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుదుదుల రజితను, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని శనివారం రైతుబంధు మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద గ్రామపంచాయతీ అయిన తీగుల్లో భారీ మెజార్టీతో రజిత గెలవడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆదర్శ గ్రామం వైపు అడుగులు వేయాలని ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజా నాయకురాలుగా పనిచేయాలని సూచించారు.రాజకీయంగా మరింత ఎదగాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లయ్య పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య గ్రామ నాయకులు మల్లారెడ్డి మహేందర్ రెడ్డి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లి సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డికి ఇర్విన్ పదవ తరగతి మిత్రుల ఘన సన్మానం



వాస్తవం : మాడుగుల

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఇర్విన్ గ్రామ పంచాయతీలో పదవ తరగతి పూర్తి చేసిన మండలానికి చెందిన గిరి కొత్తపల్లి గ్రామవాసి అత్తగారి ఊరైన ఆర్కపల్లి గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి 2008 9 కి చెందిన 10వ తరగతి చదిన తన బాల్య స్నేహితులు గజమాలతో ఘనంగా సత్కరించారు పదవ తరగతి పూర్తి చేసిన బాల్య స్నేహితులు మాట్లాడుతూ గురువులు బోధించిన విద్యని అనుసరించి ప్రజాసేవలో ముందుండాలని ముందు ముందు మన క్లాస్ మెంట్స్ అందరూ ప్రజాసేవలో ముందుండాలని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు అనంతరం కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డిని గజమాలతో అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం బతుకలక్ష్మీదేవి ప్రస్తుత వార్డు సభ్యులు జవాజీ శంకర్ కానుగుల పార్వతి స్నేహితులు మహేంద్రా చారి పాలకుర్ల జగన్ శిరీష మంజుల షాహానా షన్ను సరిత శిరీష రెస్మా రాణి తదితర మిత్రులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ధర్నాకు తరలిన ఆందోల్ జర్నలిస్టులు



వాస్తవం : ఆందోల్

టి యు డబ్ల్యు జే హెచ్ నిర్వహించిన జర్నలిస్టుల ధర్నాకు ఆందోల్ జర్నలిస్టు నాయకులు సంగారెడ్డిలో నిర్వహించిన ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే ఆందోల్ తాలూకా అధ్యక్షుడు గాజుల పవన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జర్నలిస్ట్ అక్రిడేషన్ జీవో 252 నీ సవరించాలని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఇచ్చిన అక్రిడేషన్ లనే నేటికీ వాడుతున్నారని వాటిలో ఎక్కువ చేయాల్సింది పోయి అందులో కోత విధించడం సరికాదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె టెంజు అధ్యక్షులు ప్రదీప్ గౌడ్ జర్నలిస్ట్ నాయకులు, భగత్, సాక్షి శీను, కుమార్ గౌడ్, రాజు, శంకు ,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు అమ్మినా తీరని అప్పులు

## బకాయిలు చెల్లించే వరకు విశ్రమించేది లేదు
## సర్పంచుల వేదిక మాజీ ఉపాధ్యక్షుడు లాకావత్ యాకు నాయక్ హెచ్చరిక





వాస్తవం : తుంగతుర్తి

గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేశాం. కానీ నేడు ఆ అప్పుల బాధతో ఇల్లు అమ్ముకున్నా ఆర్థిక ఇబ్బందులు తీరడం లేదు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మా పోరాటం ఆగదు” అని తుంగతుర్తి మండల సర్పంచుల వేదిక (ఫోరమ్) మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ తేగేసి చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు , సీసీ రోడ్లు మరియు ఇతర మౌలిక వసతుల పనులను సర్పంచులు తమ సొంత నిధులతో లేదా అప్పులు తెచ్చి పూర్తి చేశారని గుర్తు చేశారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా ఆ బిల్లులు విడుదల కాకపోవడంతో సర్పంచులు వడ్డీల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను నమ్మి పనులు చేసినందుకు నేడు రోడ్డున పడాల్సి వస్తోందని ఆయన వాపోయారు. మాజీ సర్పంచుల న్యాయమైన హక్కుల సాధన కోసం డిసెంబర్ 29న నిర్వహించనున్న 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడిలో నియోజకవర్గంలోని మాజీ సర్పంచులంతా ఐక్యంగా పాల్గొని, తమ గళాన్ని వినిపించాలని కోరారు.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత



వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి

మంచిర్యాల జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఎంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఎంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజిషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 'వీడీ ఫౌండేషన్' బాట

## కందికట్కూర్‌లో కెరీర్ చార్ట్‌ల పంపిణీ



వాస్తవం : ఇల్లంతకుంట

విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయంగా తీర్చి దిద్దుకునేందుకు సరైన మార్గనిర్దేశం అవసరమని, ఆ దిశగా వీడీ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దండు వినోద్ స్థాపించిన వీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక 'కెరీర్ చార్ట్'లను ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. బీసీ యువజన విభాగం మండల అధ్యక్షుడు భూమల్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు చార్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 10వ తరగతి పూర్తి చేసిన అనంతరం నుంచి పీజీ స్థాయి వరకు అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, వాటిలో చేరేందుకు అవసరమైన అర్హతలు, ప్రవేశ విధానాలు తదితర అంశాలను ఈ చార్ట్‌లో క్షుణ్ణంగా వివరించారని తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌కు ఒక దిక్సూచిగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్, వార్డు మెంబర్ రాగెల్ల అనిల్, బీసీ గ్రామ అధ్యక్షుడు జంగిటి అజయ్, నాయకులు కనకరావు, అనిల్, రాములు పాల్గొన్నారు.

# రజకులు రాజకీయంగా ముందుకు వెళ్లాలి

## రజక సంఘం పెద్దపల్లి జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య



వాస్తవం : రామగిరి

రాజకీయంగా రజకులు చైతన్యవంతులై ముందుకు వెళ్లాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య అన్నారు. శనివారం ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో రజక సంఘం నాయకులు వార్డు సభ్యులుగా గెలిచిన వారికి రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్ముల రాజయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ,ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ సిస్టం ద్వారా ఈరోజు మా రజక కుల బాంధవులైనటువంటి మాదాసి శ్రీనివాస్,బేగంపేట వార్డ్ మెంబర్‌గా,అదే విధంగా పున్నం మనితేజ రత్నాపూర్ వార్డ్ మెంబర్ గా, నాగేపల్లి వార్డ్ మెంబర్ గా మైలారం అనిల్,రాజబాబు ముత్తారం మండలం,పోతారం గ్రామానికి మెంబర్ గా ,గెలవడం పట్ల రజక కుల బంధువులందరికీ సంతోషమని ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాల వార్డులలో రజకులను గుర్తించి వార్డ్ మెంబర్లు గా ఎన్నుకున్నందుకు ఆ గ్రామాల ప్రజలకు రామగిరి మండల రజక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా వార్డ్ మెంబర్లు గా ఎన్నికైన మా రజక కుల బాంధవులు వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామాలకు మంచి పనులు చేస్తూ, పేరు ప్రఖ్యాతులు గడించి మరింత ఉన్నతంగా ఎదిగి రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య,రామగిరి మండల సలహాదారు కొలిపాక ఐలయ్య,సిఎన్సి ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నాపూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్ముల సంజీవ్ కుమార్,నాయకులు ధర్ముల శంకర్,నల్లూరి లింగయ్య, ఏదుల సదయ్య,దురిశెట్టి రవీందర్,ధర్ముల చిన్న భూమయ్య,దురిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సహకరిస్తా

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా సహకారం అందిస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. తేదీ 27- 12 - 2025 శనివారం రోజున నూతనంగా ఎన్నిక కాబడ్డ రాజుపేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచ్ శిరీష నరేష్, ఉపసర్పంచ్ బండి రాజశేఖర్, వార్డు సభ్యులు గొల్ల నవనీత, నరేష్, పెద్ది లక్ష్మణ్, ముడికె దేవవ్వ, దిడ్డి సింధుజ నవీన్, ముడికె సురేష్, ముడికె ప్రసాద్, అల్లే రాజహంస సత్యం లను శాలువాలతో పర్శ హన్మాండ్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాజుపేట గ్రామంతో తనకు విడదీయలేని బంధం ఉన్నదని ఈ గ్రామ ప్రజల సపోర్టు ఎప్పుడు మర్చిపోలేదని పర్శ హన్మాండ్లు అన్నారు. గెలిచిన పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి చెడు చూసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు ప్రజలకు అందే విధంగా, కృషి చేయాలని ఈ సందర్భంగా పాలకవర్గానికి పర్శ హన్మాండ్లు సూచించారు. గంభీరావుపేట మండలంలోని అత్యంత యువ గ్రామపంచాయతీ పాలకవర్గం గా రాజుపేటకు ప్రత్యేకత దక్కుతుందన్నారు. ఈ నూతన పాలకవర్గం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి నిధులు, ప్రత్యేక నిధులు మంజూరు ఆయనకు చొరవ చూపుతానని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి కిష్టయ్య, అల్లే రాజయ్య,గటికె శ్రీనివాస్, బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ న్యూరో హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ



## గజ్వేల్ న్యూరో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

### అత్యాధునిక సౌకర్యాలు, సేవలను అందిస్తున్న గజ్వేల్ న్యూరో

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ భాను ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గజ్వేల్ న్యూరో హాస్పిటల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో సేవలను అందిస్తున్న గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని అన్నారు. న్యూరో హాస్పిటల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ లో న్యూరోకు సంబంధించిన అన్ని అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నావని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది యాదగిరి, కరుణాకర్, నవీన్, శ్రీకాంత్, మధు, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి




## ఎంపిటిసి, జడ్ పిటిసి ల గెలుపుకు కృషి చేయాలి

వాస్తవం : చందుర్తి

యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడగాని వెంకటేష్, వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ పిలుపునిచ్చారు. చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వెంకటేష్, నవీన్ లు మాట్లాడుతూ.....రానున్న స్థానిక సంస్థలు ఎంపిటిసి, జెడ్ పి టిసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పట్టుదలతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు, నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కళ్ళకల్ గ్రామంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ

### సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్

వాస్తవం : మనోహరాబాద్

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో శనివారం పశు వైద్య అధికారులు గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పశు వైద్య అధికారులతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు అంతా కలిసి మూగజీవాలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలకు,మేకలకు తప్పనిసరిగా నటల నివారణ మందును తాగించాలని పేర్కొన్నారు. నట్టల మందు



తాగడం వల్ల జీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా,ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మల్లేష్ యాదవ్,ఇర్ఫాన్,ఆరిఫ్ ఖాన్, సాయం బాబు,సత్యనారాయణ,వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్,బంటు శ్రీశైలం,కనిగిరి కృష్ణ,నాయకులు నరేందర్ రెడ్డి,సర్విన్ గౌడ్,గొర్రెల కాపర్లు, పశు వైద్యాధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పాతకుల అనూష మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నీ వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నీ మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు,నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి ప్రముఖ బాధ్యతలు అప్పగించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేయాలని సర్పంచ్, పాలకవర్గాలకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,పాతకుల అనిల్,అంకూస్, శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ లీకేజితో చెలరేగిన మంటలు



### సకాలంలో స్పందించి మంటలు ఆర్పిన చందుర్తి బ్లూ కోల్ట్ సిబ్బంది

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గడ్డం మల్లేశం చెందిన టిఫిన్ సెంటర్ లో శనివారం ప్రమాదవశాత్తు ఎల్ పి జి గ్యాస్ లీకేజితో మంటలు చెలరేగడంతో డయల్ 100 ద్వారా సమాచారం పోలీసు వారికి అందించగా, వెంటనే స్పందించి బ్లూ కోల్ట్ సిబ్బంది పిసి మహమ్మద్ సమీ, హెచ్ జి నజీర్ లు ప్రమాద సంఘటన స్థలం కి వెళ్లి గోనెసంచుల ద్వారా మంటల్ని ఆర్పి మంటలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, ఎలాంటి నష్టం జరగకుండా చూడడంతో గ్రామస్తులతోపాటు చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు,ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ లు బ్లూ కోల్ట్ సిబ్బంది అభినందించారు. ఎలాంటి అగ్ని ప్రమాదం ఉన్న తక్షణం సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## చలో కలెక్టరేట్‌కు తరలి వెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

### అక్రిడేషన్లపై వెలువరించిన జీవో 252 ను రద్దు చేయాలని వినతి

వాస్తవం : శేర్లింగంపల్లి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU) ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రంగారెడ్డి కలెక్టరేట్ కు శేరిలింగంపల్లి జర్నలిస్టులు శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. శనివారం ఉదయం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సమావేశమైన జర్నలిస్టులు కొంగరకలాన్ లోని రంగారెడ్డి కలెక్టరేట్ కు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హాజరైన జర్నలిస్టులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ నం.252 లోపభూయిష్టంగా ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టుల నడుమ చిచ్చు పెట్టే ప్రయత్నం మీడియా అకాడమీ లో ఉన్న పెద్దలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తెలంగాణ జర్నలిస్టులు ఎ



ట్టి పరిస్థితుల్లో సహించమని తేల్చి చెప్పారు. అక్రిడేషన్ల కుదింపుతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు కనీస గుర్తింపును కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటానికి TUWJ సిద్ధమన్నారు. లోపభూయిష్టమైన జీవో 252 ను తక్షణమే ఉపసంహరించుకొని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 239 ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే మరో పోరాటానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడలో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

వాస్తవం : వేములవాడ

సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో వేములవాడకు వచ్చే శ్రీ స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్వామివారి నిత్య అన్నదాన సత్రం లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, కోడె మొక్కుల క్యూలైన్ లో , భక్తుల కోసం ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, వీఐపీ రోడ్, పార్వతీపురం వసతి గృహాల రోడ్డు, పార్కింగ్ ప్రాంతాల్లో ఉన్న శివార్చన స్టేజీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యతను కట్టుదిట్టంగా ని



ర్వహించాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లను ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలను ఆదేశాలు జారీ చేశారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన

### అదనపు కలెక్టర్‌కు వినతి

### సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే హెచ్- 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఆడిషనల్ కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్-143 తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కొట్టె సదానందం, టియుడబ్ల్యూజే హెచ్-143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణు లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రిడేటేషన్ కార్డులివ్వగా,కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని..ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్ణయించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్,కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని,ఇప్పుడీ కోటాను రద్దుచేసి,ఫ్రీలాన్స్ కోటాలో..అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా,మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని,ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు,లెటర్ హెడ్స్ పై'అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్-143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రీ తిరుపతి గౌడ్,కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్,ఎన్ది తివారి,అర్కుటి మల్లేష్ యాదవ్,చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి,తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్పాక అంజి, డీఎల్ఎన్ చారి, ఉమేష్,షకీల్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నాయిని సందీప్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ పట్టణంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ సమక్షంలో ఆవిష్కరించిన గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు నాయిని సందీప్ కుమార్. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డులో అనేక కార్యక్రమాలు చేస్తూ స్వచ్ఛందంగా తనకు తోచిన చిన్న చిన్న పనులు చేసుకుంటూ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న నాయిని సందీప్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అత్యధిక ఓట్లతో మొట్ట మొదటి సీటు గెలిచేది 12వ వార్డు లోనే అని ధీమా వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం జరిగిన లోకసభ ఎలక్షన్లలో గజ్వేల్ మున్సిపాలిటీలో ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు బిజెపి వైపు ఉండి 550 పైచిలుకు ఓట్ల మెజారిటీని ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బిజెపి నాయకులు సీనియర్ ఎల్లు రామ్ రెడ్డి, ఉప్పల మధుసూదన్, పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరెడ్డి, బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శీను, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బోస్, రామచంద్ర చారి, ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పూజ



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప టెంపుల్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య స్వామి ఆధ్వర్యంలో మండల పూజ ఘనంగా నిర్వహించారు.ఉదయం అయ్యప్ప స్వామి వారికి అభిషేకములు 108 అష్టోత్తర కలశ పూజలు స్వామి వారికి మహన్యాసక పూర్వ రుద్రాభిషేకాలు నిర్వహించారు. గోపూజతో పాటుగా గణపతి హోమం, పూజ పూర్ణాహుతి, అయ్యప్ప స్వామి వారికి ఒక లక్ష పుష్పార్చణ అలంకరణ పూజ కార్య క్రమాలు నిర్వహించి మధ్యాహ్నం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష బోజన కార్య క్రమాలు నిర్వహించారు.సాయంత్రం మండల పూజ సామూహిక పడీ పూజ కార్య క్రమాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు శరణుఘోషతో దేవాలయం మార్మోగింది .అయ్యప్ప భక్తులు పడిపూజలో పాల్గొని భజనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవరాజు, యశ్వంత్, ఆలయ గురుస్వామి బొంగోని అంజయ్య గురుస్వామి ఆర్గనైజింగ్ కమిటీ కొండ కనుకయ్య , కొండ నర్సయ్య స్వామి ,లక్ష్మణ్ ,కృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## సంఘ భవన నిర్మాణానికి 5 లక్షల నిధులు

### ప్రొసీడింగ్ కాపీ అందజేత

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని భావన ఋషి పద్మశాలి సమాజ సేవా సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. సంఘం నాయకులు తమ భవన నిర్మాణం కోసం నిధులు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి ఈ నిధులను కేటాయించారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని శనివారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్ చేతుల మీదుగా సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల బాంధవుల ఐక్యత కోసం, సేవా కార్యక్రమాల కోసం ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంఘం ప్రతినిధులు, కుల సభ్యులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్‌లకు రావలసిన లెప్రసీ, ఇతర సర్వేల పెండింగ్ డబ్బులు వెంటనే అందించాలి

**ఆశా వర్కర్ లకు రూ. 18 వేల వేతనం అందించాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్**



వాస్తవం : సిరిసిల్ల

ఆశా వర్కర్ లకు రావలసిన లెప్రసీ, ఇతర సర్వేలకు రావలసిన ప్రభుత్వం పెండింగ్ బిల్లులు అందించాలని, ప్రభుత్వం ఆశ వర్కర్ లకు ఇచ్చిన హామీ ప్రకారం నెల కు రూ.18 వేల వేతనాన్ని అందించాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఆశా వర్కర్ లు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఆశా వర్కర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశ వర్కర్ లు అందరు కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు 19 డిమాండ్ లతో వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంజుల , భారతి , గాయత్రిలు మాట్లాడుతూ ....ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో భాగస్వామ్యమై పని చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం , అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ సర్వేల్లో డబ్బులను అందించాలని , ఫిక్స్ వేతనం రూ. 18 వేల రూపాయలు అమలు చేయాలని, లేకుంటే రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రకటించారు.ఈ ధర్నాకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మద్దతు తెలిపి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జయశీల, కస్తూరి,లత, చంద్రకళ, లావణ్య, జమున, గీత, స్రవంతి, తార, రేణుక, భూలక్ష్మి, తదితరులు పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ**

**బీర్కూర్ యువత భరోసా**



వాస్తవం : బాన్సువాడ

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఎవరైనా ఆపదలో ఉన్నామంటే మేమున్నామంటూ వారికి భరోసా కల్పించి, కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారు బీర్కూరు యువకులు. బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీకి చెందిన మైనార్టీ సోదరునికి 50 కేజీల బియ్యం బస్తాలతో పాటు, కొంతమేర ఆర్థిక సహాయాన్ని యువకులు అందజేశారు. ఈ సందర్భంగా యువత టీం లో నుంచి కొర్రి కృష్ణ మాట్లాడుతూ కుల, మతాలతో భేదం లేకుండా, ఎవరైనా సరే ఆపదలో ఉన్నారని తెలిస్తే ముందుండి తమ వంతు సహాయ సహకారాలు, సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పలువురు యువకులు కలిసి టీం గా ఏర్పడి సమాజంలో ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆర్థికంగా సైతం ఆదుకోవడంతోపాటు నిత్యవసర సామాగ్రి తదితర వాటిని అందించేందుకు ముందుకు వచ్చామన్నారు.యువత టీం గా ఏర్పడి సేవా కార్యక్రమాలు చేపడుతుండడంతో పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొర్రి కృష్ణ, బీర్కూరు యువకులు, పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి సన్మానం



వాస్తవం : వేములవాడ

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలతో పోలిస్తే రూరల్ లో బిజెపి మరింత బలోపేతం అయిందని ప్రతి గ్రామం నుండి శక్తి వంచన లేకుండా పనిచేసి సర్పంచ్ వార్డ్ మెంబర్లను గెలిపించుకోవడానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే విధంగా పనిచేయాలని నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు బొల్లారం సర్పంచ్ సందేసారీ సౌజన్య మల్లికార్జున్ అర్చనపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు మండల ఇన్చార్జ్ బండ మల్లేశం గోపి బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ శక్తి కేంద్రం ఇన్చార్జులు నందగిరి రాహుల్ గౌడ్ మందా రాజేందర్ గోపు ప్రవీణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**రూ.1 కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం**

వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ డివిజన్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు.ఈ కాలనీల్లో కోటి 25 లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ,తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పూస మల్లేశంగారు,వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి,బండి మల్లారెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్,గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి,సుగామంచి చౌడమ్మ,గుండ్లపల్లి మాలతి,తుంగ వెంకటమ్మ మరియు అన్నపురెడ్డి వెంకటరెడ్డి పంగ నరసింహారెడ్డి,దోమకొండ నర్సింలు, పూల లీగం,సల్ల ప్రభాకర్ రెడ్డి,రవి యాదవ్ మీశ్రీ లాల్ గొండే,కే వెంకట సుబ్బారావు,న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సీసీ కెమెరాలు వితరణ



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన సంతోష్ పటేల్ సీసీ కెమెరాలు వితరణ చేశారు. పాఠశాల గ్రామానికి దూరంగా ఉండటంతో పాఠశాలలో రాత్రి సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విలువైన వస్తువులు దొంగల బారినుండి కాపాడటానికి సంతోష పటేల్ ముందుకు వచ్చి సీసీ కెమెరా ఇవ్వడం సంతోషకరమని ఆ గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్,ఉప సర్పంచ్ బాలరాజ్,గ్రామ పెద్దలు మధుకర్ పటేల్, సంజు మహారాజ్,శ్రీకాంత్ గౌడ్, అబ్దుల్ ఆఫీజ్ , రహీమ్ ,రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం 'మహా జాతర'కు జేఏసీ పిలుపు

## అక్రెడిటేషన్, సంక్షేమ పథకాలపై సమగ్ర తీర్మానం



వాస్తవం : హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు జారీ చేయడంతో పాటు తెల్ల రేషన్ కార్డు,ఉచిత విద్య,ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది.జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్,60 ఏళ్లు దాటిన జర్నలిస్టులందరికీ పెన్షన్ పథకం,ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలు చేయాలని తీర్మానించింది.ఈ డిమాండ్ల సాధన కోసం సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని నిర్ణయించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఆహ్వానించి,జర్నలిస్టులు ఎవరి చేతుల్లోనూ కీలుబొమ్మలు కాదనే సందేశాన్ని ఘనంగా వినిపించనున్నారు.శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 48 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి ,సోషల్ మీడియాను నియంత్రించాలనే అంతర్గత ఉద్దేశంతోనే అక్రెడిటేషన్ అంశాన్ని ముందుకు తెచ్చారని ఆరోపించారు.అక్రెడిటేషన్‌కు సంబంధించిన జీవో 252లోని లోపాలను వెంటనే సరిచేయాలని డిమాండ్ చేశారు.అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య,రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కారమవలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో,అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కోటేశ్వర్ రావు,డిజేఎఫ్ వర్కింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఏర్పాటులో కేబుల్ టీవీ,సోషల్ మీడియా,డిజిటల్ మీడియా పాత్ర కీలకమని అన్నారు.గతంలో జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉన్న జీవోలను ఢిల్లీలో ధర్నాలు చేసి రద్దు చేయించుకున్న అనుభవాన్ని గుర్తుచేస్తూ,ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ గందరగోళాన్ని తక్షణమే నిలిపివేసి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని కోరారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,పరిశోధనాత్మక పాత్రికేయుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు,జర్నలిస్టుల పేరుతో పదవులు పొందుతూ అవకాశవాద రాజకీయాలు చేస్తున్న వారిపై తీవ్ర విమర్శలు చేశారు.జర్నలిస్టుల 'మహా జాతర' తో వాస్తవాలు బయటపడతాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పులిపలుపుల ఆనందం,కె.కరుణాకర్,వెంకటరత్నం, పెద్దపల్లి డిజేఎఫ్ వర్కింగ్ యూనియన్‌ల అధ్యక్షులు కన్నూరి రాజు,పడాల వంశీ,ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్.శ్రీనివాస్ గౌడ్,కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్,ఎం. శ్రావణ్ కుమార్,బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్,తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్.వెంకటేశ్వర్లు,పురుషోత్తం,రాజు నరసింహ ,డివిబిఎన్.ప్రసాద్,టిజేఏస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ,సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ ,బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్,శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహా,సి.హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం,డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్,వి.నరేష్,పి.అశోక్ గౌడ్,నీలం బాలరాజ్,కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి,వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్,బి.ఎన్.చారి,రాజు,రియాజ్, ఎం.డి.కరీం,సవర్కేర్ శ్రీధర్,మెడిశెట్టి వెంకటేశ్వర్,ఎస్.శ్రీనివాస్ రావు,ప్రమోద్ కుమార్,జె.బాలకృష్ణ,నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్కుద్దీన్,శోభన్ బాబు,వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్,దారం జగన్నాథం రెడ్డి,నంబి పర్వతాలు, సి.హెచ్.శ్రీనివాస్,రవికాంతి శ్రీనివాస్, కె.బాబురావు,వివిధ జిల్లాల ప్రతినిధులు,తదితర పాత్రికేయులు పాల్గొని తీర్మానాలకు మద్దతు ప్రకటించారు.జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని జేఏసీ స్పష్టం చేసింది.

# ఎస్ఐని సస్పెండ్ చేయాలి : ఎమ్మార్పీఎస్



వాస్తవం : కోదాడ
కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో మోతె మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజు చేరుకుంది. ఈ సంఘటనకు కారకులైన పోలీసులు కూడా సస్పెండ్ చేయాలని మోతె మండల ఇంచార్జ్ చెరుకుపల్లి కిరణ్ మాదిగ మాట్లాడుతూ పోలీసు ఉన్నత అధికారులు ఈ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి కారకులైన వారిని సస్పెండ్ చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మోతే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, మోతే మండల అధ్యక్షులు బుర్ర సునీల్ మాదిగ, గురజాల వెంకన్న పెరుగు, పవన్, శీను, రాము తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటుకై జి.యంకు వినతి పత్రం అందజేత



వాస్తవం : రామగిరి
సెంటినరీ కాలనీలోని జోన్ 1లోని ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం గురించి జి.యం ఆర్.జీ త్రీ ఎన్. సుధాకర్ రావుకు వినతిపత్రం పన్నూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి అందజేశారు.సెంటినరీ కాలనీ సందు జోన్ లో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను కార్మికుల నివాస సముదాయములో నిర్మించుటకు మంజూరు చేయగలరని జి.యం కు వినతి పత్రం అందజేశారు.

# నేడే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వాస్తవం : రామగిరి
మంథని నియోజకవర్గం,మంథని బ్లాక్ పరిధిలోని మంథని,ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలు మరియు పాలకుర్తి మండలం (4 గ్రామాలు) ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని బ్లాక్ పరిధిలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు,అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు తమ తమ గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు.

# కేశవపట్నం పీహెచ్‌సీ తనిఖీ చేసిన అదనపు డీఎంహెచ్ఓ శంకరపట్నం




వాస్తవం : శంకరపట్నం
మండలం కేశవపట్నంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా. సుధారాణి శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న కుష్టు నివారణ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివయ్య భాస్కర్, సూపర్వైజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# కిరాణం దుకాణంకు నిప్పు



వాస్తవం : కోదాడ
కోదాడ మండలంలోని పాత గుడిబండ ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి కలకొండ వీరాస్వామి, అమ్మ అయిన చిన్నమ్మాయి కొట్టుని గుర్తు తెలియని కిరాణం దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు, కాలబెట్టడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న టువంటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమాటి నాగిరెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పులి వెంకటేశ్వర్లు కుక్కడపు నాగరాజు 4 వార్డ్ మెంబర్ యరగని నాగ శేషు, 8వార్డ్ మెంబెర్ పులి అనిత,గ్రాజూ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మైనార్టీ నాయకులు ఎండి బహుద్దీన్ పులి శ్రీను ఇట్టి కార్యక్రమంలో పాల్గొని డ్యామేజ్ అయిన టువంటి ఆ కొట్టు పునర్నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని పులి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పెద్దలు కలిసి చిన్నమ్మాయి కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పేదలపై ఇట్లాంటి దాడులు ఎవరు చేసినా గాని కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే గుడిబండ గ్రామం ప్రశాంతంగా ఎప్పుడు ఉండే ఊరుని ఇలాంటి చిల్లర వేషాలతోటి అల్లరిగా మార్చొద్దని సందేశం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిన మేడారం సర్పంచ్ వీర్ పాల్



వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం గ్రామంలోని మదిన పోచమ్మ కు వెళ్లే దారికి సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మేడారం వీర్ పాల్ ( బ్రహ్మి) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ పాల్ మాట్లాడుతూ... ఒకటో వార్డులోని మదిన పోచమ్మ తల్లి మొక్కలు చెల్లించుకోవడానికి భక్తులు వెళ్లడానికి గత కొద్ది సంవత్సరాల నుండి దారి లేకపోవడంతో భక్తులు ఆ తల్లి మొక్కులు చెల్లించుకోలేక పోతున్నారని, గతంలో ఉన్నటువంటి పాలకమండలి ఎవరు కూడా ఈ గ్రామ భక్తులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఈ సమస్య పరిష్కారం కాలేదని నేడు నేను సర్పంచ్ గా గెలవడానికి నా పైన నమ్మకంతో ప్రజలు నన్ను సర్పంచ్ గా గెలిపించినందుకు వారి రుణం తీర్చుకోవడానికి నేను మొదటి శుభాకార్యం మన పోచమ్మ తల్లి దేవత వద్ద నుండి మొదలు పెట్టాలని భక్తులకు ఎప్పుడు మొక్కలు చెల్లించుకునే విధంగా భక్తులు వెళ్లడానికి దారిని చదును చేసి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామ నూతన సర్పంచ్ మేడారం వీర్ పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని వినతి



వాస్తవం : రాజేంద్రనగర్

జిహెచ్ఎంసి లో విలీనమైన మునిసిపల్ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని కోరుతూ శంషాబాద్ జోనల్ కమిషనర్ కే. చంద్రకళకు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు జోనల్ కమిషనర్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసిని విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జలపల్లి, శంషాబాద్ సర్కిల్లో పని చేస్తున్న కార్మికులందరిని ఒకే విభాగంలోకి తేవాలన్నారు. వారికి మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి వేతనాలను అమలు చేయాలని కమిషనర్ను కోరమన్నారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా





వాస్తవం : కోదాడ

ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కుడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



వాస్తవం : కోదాడ

సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల సూర్యాపేట జిల్లా కార్యవర్గంలో కోదాడ నుంచి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లు రాంబాబు, విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్, శోభారాణి, పొట్ట జగన్మోహన్ తో పాటు ఇతర సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత నగదు వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పెన్షనర్ల సమస్యలపై జరిగే పోరాటాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, హమీద్ ఖాన్, జానయ్య, వీరబాబు, భ్రమరాంబ, ఎస్ దాని, బాలేమియా, హాజీ నాయక్ గురవయ్య పందిరి రఘువరన్, ప్రసాద్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల ఆరోగ్యమే పెంపక దారుల సంపద



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం లోని కందికట్కూర్ గ్రామంలో శనివారం గొల్ల, కురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతలపెల్లి విజయమ్మ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు ముఖ్య అతిథులుగా పాల్గొని గొర్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొర్రెల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే పెంపక దారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు పెంపక దారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్ వార్డు సభ్యులు రాగళ్ల శ్రీనివాస్ భూమల్ల ప్రశాంత్ చదవాల శ్రీధర్ దొమ్మటి శ్రీనివాస్ రాగళ్ల అనిల్ న్యాత అశోక్ ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల కాపగదారులు నక్క వెంటికి భూమల్ల పోచయ్య ఎగుల్ల బాలయ్య మల్లేష్ తూటి పరశురాములు నక్క పరశురాములు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# షేక్ పేట్‌లో క్రిస్మస్ విందులో పాల్గొన్న చిన్న శ్రీశైలం యాదవ్



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ విందు వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రదర్ వై. అబ్రాహాము (క్రైస్తవ నాయకులు) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు రెవ, కె.రవికుమార్ (ఖైరతాబాద్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్) రెవ, కృపారావు ,రెవ, స్వామి దాస్, రెవ, శేఖర్, రెవ, ప్రభుదాస్, రెవ శాంసన్, రెవ, సతీష్, బ్రదర్ ప్రవీణ్, బ్రదర్, ప్రభాకర్ లు పాల్గొని ప్రార్థనలు చేసి, పాటలను పాడి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో రెవ.స్వామి దాస్ క్రిస్మస్ సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే వి. చిన్న శ్రీశైలం యాదవ్. ముఖ్యఅతిథిగా హాజరైన వి. చిన్న శ్రీశైలం యాదవ్ కి శాలువాతో ఘనంగా సన్మానించారు కమిటీ సభ్యులు. వారితోపాటు కార్పొరేటర్ మహ్మద్ రషీద్ ఫారాజుద్దీన్ పాల్గొన్నారు, కార్పొరేటర్ మాట్లాడుతూ క్రీస్తు గొప్పతనం గురించి మాట్లాడి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. అన్ని మతాలు ఒక్కటే అని. ప్రభువైన ఏసుక్రీస్తు సేవే లక్ష్యంగా, ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండాలని సందేశం ఇచ్చారు. పార్శీలు, ముస్లింలు, హిందువులు అందరూ కలిసి మెలిసి ఉండాలి అని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా రెవ. పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు బాధ్యతగా ఈ క్రిస్మస్ వేడుక నిర్వహించడం మాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.

# నార్సింగ్ సర్కిల్‌ను మణికొండ సర్కిల్‌గా మార్చాలి



వాస్తవం : రాజేంద్రనగర్

నార్సింగ్ జీఎస్ఎంసి సర్కిల్ పేరును మణికొండ జీఎస్ఎంసి సర్కిల్ గా మార్చి మణికొండలో నూతనంగా నిర్మితమైన కార్యాలయ భవంతిలో సర్కిల్ కార్యాలయ నిర్వహణ చేపట్టాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విలీన ప్రక్రియ గందరగోళంగా, అగమ్యగోచరంగా జరిగిందని ఆరోపించారు. 20 వార్డులు ఉన్న మున్సిపాలిటీ ని మణికొండ, నెక్నాంపూర్ పేర్లతో కేవలం రెండు డివిజన్లుగా చేయడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన మణికొండ మున్సిపాలిటీలో నాలుగు డివిజన్ల కి అవకాశం ఉందన్నారు. కేవలం రెండు డివిజన్లో కే కుదించి పుప్పాలగూడ పేరే లేకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. మణికొండ పేరు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు, హోటల్స్, అమెరికన్ కౌన్సిలేట్లు, ఐటీ హబ్లు దగ్గర్లో ఉన్నాయని తెలియజేశారు. అలాంటి మణికొండ ప్రాంతాన్ని నార్సింగ్ సర్కిల్ గా మార్చడం అన్నది ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు అన్యాయానికి గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, అందె లక్ష్మణరావు, మహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, శ్రీధర్, సుమనలిని, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

## నూతన సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్



వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అం తర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవినాయక్ గ్రామ సరిహద్దు ప్రాంతమైనటువంటి మూల మలుపు వద్ద చెట్ల పొదలతో నిండి ఉన్న రహదారి ఇరువైపులా చెట్లపొదలను సర్పంచ్ రవి నాయక్ తొలగిం చడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం ప్రజాసే వకే అంకితం అంటూ ఆ ప్రధాన రహదారి నుండి ఇరువై పులా గ్రామాల నుండి మోటారు వాహనాలపై వచ్చేటువం టి ప్రయాణికులు మూలమలుపు వద్ద ఎదురెదురుగా వస్తు న్నటువంటి వాహనాలు కనబడకుండా చెట్ల పొదలతో ర హదారి ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలిగి ప్ర మాదాలకు గురి కావడం జరుగుతుందని తెలుసుకున్న స ర్పంచ్ రవి నాయక్ తాను సర్పంచ్ గా బాధ్యతలు స్వీక రించిన వెంటనే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్ర మాదాలకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో మొట్టమొ దటగా పక్కన ఉన్నటువంటి పెరిగినటువంటి చెట్ల పొదల ను ప్రమాదాలకు గురికాకుండా తాను దగ్గర ఉండి సొంత గా తన సొంత ఖర్చులతో తన ట్రాక్టర్‌తో తాను నడుపుతూ బ్లేడు ట్రాక్టర్ తో చెట్ల పొదలను తొలగించి ఆ ప్రధాన రహదారి నుంచి వచ్చేటువంటి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రయాణికులకు 2 వీలర్ త్రీ వీలర్ ఫోర్ వీలర్ మోటార్ వెహికల్ మీద వచ్చేటువంటి ప్రయాణికులకు డ్రైవర్లకు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చూడడానికి తాను సొంతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాంప్రసాద్ ఇనాని సెట్ సేవలు మద్నూర్ ప్రజలు మరువలేనివి



## మద్నూర్ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి

వాస్తవం : మద్నూర్

మద్నూర్ మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత రాంప్రసాద్ ఇనాని సెట్‌కు గుర్తింపును ఇచ్చిన తక్కువే మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి తెలిపారు ఇనాని సెట్ కుటుంబం ప్రభుత్వ పరంగా వివిధ రకాల కార్యాలయాల ఏర్పాటు కోసం ఎకరాల కొలది భూమిని ప్రభుత్వానికి అందజేసిందని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి, బాలుర గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఆయన పేరునే ఉన్నాయని అన్నారు. మద్నూర్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో రాంప్రసాద్ హినాని సెట్ విగ్రహం గతంలో ఏర్పాటు చేయగా.. ఆ విగ్రహం చుట్టుపక్కల మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి శనివారం నల్లమట్టితో పనులప్రారంభించారు.భూదాత ఇనాని సేటుకు గుర్తింపుగా ఆయన విగ్రహం పక్కన అభివృద్ధి పనులకు సర్పంచ్ సంతోష్ మేస్త్రీ శ్రీకారం చుట్టడం పట్ల గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# కన్నాపూర్‌లో గొర్రెలు మేకలకు నట్టల మందులు పంపిణీ



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో శనివారం 3650 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవరావు, గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు అడితం ఐలయ్య,, నూనె శ్రీనివాస్, నూనె రాజయ్య,గోర్ల అనిల్, గొర్రెల పెంపకందారులు, సిబ్బంది అమీర్ ఖాన్, అజహర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీలో పెద్దపల్లిది ప్రత్యేక స్థానం

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్‌లో శనివారం రోజున పెద్ద పల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదా రులకు ₹1,07,57,750/- (ఒక కోటి ఏడు లక్షల యాభై ఏడూ వేల ఏడువందల యాభై రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట వి జయరమణా రావు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.